నమస్తే తెలంగాణ
సూర్యాపేట
3 | నల్లగొండ, శనివారం 16 మార్చి 2024 | SURYAPET

కోర్టు నిర్మాణానికి స్థలం అప్పగింత

జిల్లా ప్రధాన న్యాయమూర్తికి స్థలాన్ని అప్పగిస్తున్న రెవెన్యూ అధికారులు

హుజూర్‌నగర్, మార్చి 15 : మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి గత ఎన్నికల సందర్భంగా న్యాయవాదులకు ఇచ్చిన హామీ మేరకు కోర్టు నిర్మాణం, న్యాయవాదుల గృహ సముదాయానికి 2 ఎకరాల 35 గుంటల ప్రభుత్వ స్థలాన్ని శుక్రవారం జిల్లా న్యాయమూర్తి రాజగోపాల్‌కు రెవెన్యూ అధికారులు అప్పగించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సాముల రాంరెడ్డి, న్యాయవాదుల బృందం మంత్రి ఉత్తమ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యాంకుమార్, జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్, న్యాయవాదులు కాల్వ శ్రీనివాస్‌రావు, సత్యనారాయణ, శ్రీనివాస్‌రెడ్డి, రవికుమార్, కృష్ణయ్య, నగేశ్, వెంకటేశ్, సురేశ్ పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం

ఓటు హక్కుపై అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న ఆర్డీఓ సూర్యనారాయణ

● ఆర్డీఓ సూర్యనారాయణ

కోదాడ టౌన్, మార్చి 15 : ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధమని కోదాడ ఆర్డీఓ సూర్యనారాయణ అన్నారు. శుక్రవారం పట్టణంలోని కిట్స్ మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో విద్యార్థినులకు ఓటు నమోదుపై అవగాహన కల్పించి మాట్లాడారు. విద్యావంతులు ప్రజాస్వామ్య, రాజ్యాంగ ఫలాలను తెలుసుకోవాలన్నారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ, ఎంఈఓ సలీం షరీఫ్, ప్రిన్సిపల్ గాంధీ, డీటీ అనిల్‌కుమార్, అకాడమిక్ డైరెక్టర్ పోతుగంటి నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

ఎడమ కాల్వకు సాగునీరు విడుదల చేయాలని రైతుల ధర్నా

ఎస్సారెస్పీ కాల్వల ద్వారా నీటిని విడుదల చేయాలంటూ కోటినాయక్‌తండా వద్ద రాస్తారోకో చేస్తున్న రైతులు

ఆత్మకూర్.ఎస్, మార్చి 15 : పంట చేతికొచ్చే సమయానికి నీళ్లు అందడం లేదంటూ వెంటనే నీళ్లివ్వాలని పెన్‌పహాడ్ మండలం ధర్మాపురం, భక్తళాపురం, రంగయ్యగూడెం, తుల్జారావుపేట గ్రామా ల రైతులు ఆత్మకూర్.ఎస్ మండ లం కోటినాయక్‌తండా ఎస్సారెస్పీ మెయి న్ కెనాల్ బ్రిడ్జిపై రాస్తారోకో నిర్వహించారు. చివ్వెంల, పెన్‌పహాడ్ మండలాలకు నీళ్లు ఇవ్వడంలో అధికారులు రైతులకు సరైన న్యాయం చేయడం లేదని ఆరోపించారు. ధర్నాలో రైతులు లింగయ్య, సీతయ్య, కరుణాకర్, శంకర్, భాస్కరాచారి, వెంకటేశ్వర్లు, అజయ్, శ్రీను పాల్గొన్నారు.

PUBLIC NOTICE

ఇందుమూలముగా నా క్లయింటు M/s Shriram Finance Limited, Thirumalagiri బ్రాంచి వారు ఇచ్చిన బోగోట్టా ప్రకారము యావన్మందికీ తెలుపునది. ఈ క్రింది షెడ్యూలులో చూపిన స్థిరాస్తిని రిజిష్టరు తనఖా చేయించుకొని **శ్రీ/శ్రీమతి తండు మంజుల, భర్త: యాకసోములు గారికి** ఋణము యిచ్చుటకు నిర్ణయించుకొన్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూలు స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు, చార్జీలు, క్రయములు, తనఖాలు, అగ్రిమెంటు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్న ఎడల నేటి నుండి (7) ఏడు దినములలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాత పూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి అభ్యంతరములకు నా క్లయింటు భాధ్యులు కారు.

SCHEDULE OF THE PROPERTY

జిల్లా-రిజిష్ట్రార్ నల్లగొండ, సబ్-రిజిష్ట్రార్ సూర్యాపేట వారి జ్యూరిస్‌డిక్షనులోనూ, జిల్లా పరిషత్ సూర్యాపేట, మండల పరిషత్తు తిరుమలగిరి, గ్రామపంచాయతీ బోర్డు మామిడాల, మామిడాల గ్రామ శివారులో గల ఇల్లు ఇ.నెం. 1-65 గల దాని భాగము విస్తీర్ణం: 310.00 చ.గ.లు సరియగు 259.19 చ.మీ.లలో కట్టుబడి విస్తీర్ణం 100.00 చ.అ.లు ఆర్.సి.సిగా నిర్మించబడినట్టి ఇల్లు ఇంటీరియల్ రెసిడెన్షియల్ ఏరియాలో ఉండి ఈ దిగువ హద్దులు కలిగి యున్నది. హద్దులు: ఉత్తరం: గజ్జి లింగయ్య గారి ఇల్లు, దక్షిణం: బాట, తూర్పు: 12 అడుగుల సి.సి. రోడ్డు, పడమర: సల్ల వీరయ్య గారి ఖాళీస్థలము.

Sd/- **NALLELLA SURENDER, NALLELLA SUHAS**
ADVOCATES,
H.No. 1-8-489, Haritha Residency, Balasamudram, HANAMKONDA, Warangal. Cell: 9849365117

PUBLIC NOTICE

ఇందుమూలముగా నా క్లయింటు M/s Shriram Finance Limited, Thirumalagiri బ్రాంచి వారు ఇచ్చిన బోగోట్టా ప్రకారము యావన్మందికీ తెలుపునది. ఈ క్రింది షెడ్యూలులో చూపిన స్థిరాస్తిని రిజిష్టరు తనఖా చేయించుకొని **శ్రీ/శ్రీమతి బండారు లాలయ్య, తండ్రి: రాంమూర్తి గారికి** ఋణము యిచ్చుటకు నిర్ణయించుకొన్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూలు స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు, చార్జీలు, క్రయములు, తనఖాలు, అగ్రిమెంటు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్న ఎడల నేటి నుండి (7) ఏడు దినములలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాత పూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి అభ్యంతరములకు నా క్లయింటు భాధ్యులు కారు.

SCHEDULE OF THE PROPERTY

జిల్లా-రిజిష్ట్రార్ నల్లగొండ, సబ్-రిజిష్ట్రార్ సూర్యాపేట వారి జ్యూరిస్‌డిక్షనులోనూ, జిల్లా పరిషత్ సూర్యాపేట, మండల పరిషత్తు తిరుమలగిరి, గ్రామపంచాయతీ బోర్డు గుండెపురి, గుండెపురి గ్రామ శివారులో గల ఇల్లు ఇ.నెం. 2-10 గల దాని భాగము విస్తీర్ణం: 233.00 చ.గ.లు సరియగు 194.81 చ.మీ.లలో కట్టుబడి విస్తీర్ణం 100.00 చ.అ.లు ఏ.సి.సిగా నిర్మించబడినట్టి ఇల్లు ఇంటీరియల్ రెసిడెన్షియల్ ఏరియాలో ఉండి ఈ దిగువ హద్దులు కలిగి యున్నది. హద్దులు: ఉత్తరం: 30 అడుగుల రోడ్డు, దక్షిణం: బాట, తూర్పు: బండారు బాలరాములు గారి ఇల్లు, పడమర: కాసగాని వెంకన్న గారి ఇల్లు.

Sd/- **NALLELLA SURENDER, NALLELLA SUHAS**
ADVOCATES,
H.No. 1-8-489, Haritha Residency, Balasamudram, HANAMKONDA, Warangal. Cell: 9849365117

ఎమ్మెల్సీ కవిత అరెస్ట్‌పై భగ్గుమన్న బీఆర్ఎస్

ఉమ్మడి జిల్లావ్యాప్తంగా రాస్తారోకోలు

ఎక్కడికక్కడ ఆందోళనలు

ప్రధాని మోదీ దిష్టిబొమ్మ దహనం

నేడు నల్లజెండాలతో శాంతియుత నిరసనలు

అక్రమ అరెస్టు అంటూ మండిపాటు

సూర్యాపేటలో జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

సూర్యాపేట, మార్చి 15 (నమస్తే తెలంగాణ) : ఎమ్మెల్సీ కవితను రాత్రికి రాత్రి అక్రమంగా అరెస్టు చేశారని, కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలు కుమ్మక్కై రాజకీయ లబ్ధి కోసమే ఈ కుట్రకు పాల్పడ్డాయని ఆరోపిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఉమ్మడి నల్లగొండ జిల్లావ్యాప్తంగా ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహించారు. పార్టీ నుంచి పిలుపు ఇవ్వకపోయినా అరెస్టు విషయం తెలుసుకున్న వెంటనే సూర్యాపేట, నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున రోడ్లపైకి వచ్చి నిరసనలు చేపట్టారు. బీజేపీ, ప్రధాని మోడీ దిష్టిబొమ్మలను దహనం చేశారు. కవిత అరెస్టును మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు. సూర్యాపేటలో మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో జనగాం క్రాస్ రోడ్డు వద్ద జాతీయరహదారిపై పెద్ద ఎత్తున రాస్తారోకో చేశారు. అర్వపల్లి మండలకేంద్రంతో పాటు జిల్లావ్యాప్తంగా పలు చోట్ల బీఆర్ఎస్ నాయకులు ధర్నాకు దిగారు. నల్లగొండ జిల్లా దేవరకొండలో బీఆర్ఎస్‌వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజు, నియోజకవర్గ అధ్యక్షుడు బొడ్డుపల్లి కృష్ణ ఆధ్వర్యంలో బస్టాండ్ వద్ద ధర్నా చేట్టారు. యాదాద్రి భువనగిరి జిల్లాలోని భువనగిరి జిల్లా కేంద్రం, అడ్డగూడూరు, మోత్కూరులో పెద్దఎత్తున నిరసనలు తెలిపారు. భువనగిరిలో ప్రధాని మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఎమ్మెల్సీ కవిత అరెస్టును ఖండిస్తూ నేడు గ్రామాలు మొదలుకొని అన్ని స్థాయిల్లో పార్టీ కేడర్ నల్లజెండాలతో శాంతియుత ధర్నాలు, నిరసనలు చేపట్టాలని బీఆర్ఎస్ అధిష్టానం పిలుపునివ్వగా.. ఆ మేరకు శ్రేణులు సిద్ధమవుతున్నారు.

కవిత అరెస్ట్ ముమ్మాటికీ రాజకీయ కుట్రే

రాజ్యాంగ సంస్థలన్నింటినీ బీజేపీ తన జేబు సంస్థలుగా మార్చింది

రాజకీయ ప్రత్యర్థులను దెబ్బ తీసేందుకు మోదీ సర్కారు కుట్రలు

బీజేపీకి ఎదురు నిలబడింది దేశంలో కేసీఆర్ ఒక్కరే

కవిత నిర్దోషిగా బయటకు వస్తారు

మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

సూర్యాపేట, మార్చి 15 (నమస్తే తెలంగాణ) : ఎమ్మెల్సీ కవిత అరెస్ట్ ముమ్మాటికీ రాజకీయ కుట్ర అని మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యుడు గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. ఆయన శుక్రవారం రాత్రి మీడియాతో మాట్లాడుతూ, కవిత అరెస్ట్‌ను తీవ్రంగా ఖండించారు. రాజ్యాంగ సంస్థలన్నింటినీ బీజేపీ తన జేబు సంస్థలుగా మార్చిందని మండిపడ్డారు. కవితను అరెస్ట్ చేయబోమని ఈడీ గతంలో సుప్రీంకోర్టుకు చెప్పిందన్నారు. ఇప్పటికే పలు మార్లు పిలిచినా కవిత విచారణకు హాజరై కావాల్సిన సమాచారం ఇచ్చినట్లు చెప్పారు. రాజకీయ ప్రత్యర్థులను దెబ్బ తీసేందుకు మోదీ సర్కార్ కుట్రలు చేస్తున్నదన్నారు. వారు ఢిల్లీ నుంచి వచ్చేటప్పుడే ఫ్లైట్ టికెట్లు కూడా బుక్ చేసుకున్నారని ఆరోపించారు. బీజేపీలో చేరితే కేసులు రద్దు చేస్తున్నారని లేకపోతే వేధిస్తున్నట్లు తెలిపారు. రాజకీయ ప్రత్యర్థుల్ని లొంగదీసుకునేందుకు బీజేపీ ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నదన్నారు. అనేక రాజకీయ పార్టీల నాయకులను ఇలాగే లొంగతీసుకుని తమ పార్టీలో జాయిన్ చేసుకున్నారని దుయ్యబట్టారు. బీజేపీకి ఎదురు నిలబడింది దేశంలో కేసీఆర్ ఒక్కరే అన్నారు. కవిత నిర్దోషిగా బయటకు వస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

కవిత అరెస్టు అప్రజాస్వామికం

● బీఆర్ఎస్ మహిళా విభాగం ఉమ్మడి జిల్లా కన్వీనర్ మాలె శరణ్యారెడ్డి

నీలగిరి : ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను మోదీ ఏజెంట్ సంస్థలు అరెస్టు చేయడం అప్రస్వామికమని ప్రతి ఒక్కరూ దీన్ని ఖండించాలని బీఆర్ఎస్ మహిళా విభాగం ఉమ్మడి జిల్లా కన్వీనర్, ఐసీడీఎస్ మాజీ ఆర్ఓ మాలె శరణ్యారెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో క్రియాశీలకంగా పనిచేసిన కల్వకుంట్ల కవితను అక్రమ కేసులో ఇరికించి వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ లబ్ధిపొందాలని ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. మద్యం కేసులో ఎన్నో సార్లు విచారణకు పిలిచి మెకు సంబంధం లేదని చెప్పినా, ఎన్నికల నేపథ్యంలో అరెస్ట్ చేయడం సరి కాదని, మోదీకి తగిన గుణపాఠం చెప్పాలని కోరారు.

కేంద్రం కుట్ర పూరిత చర్య : ఐతగోని, నిమ్మల

శాలిగౌరారం /మాడ్గులపల్లి : ఎమ్మెల్సీ కవిత అరెస్ట్ అప్రజాస్వామికం అని శాలిగౌరారం బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఐతగోని వెంకన్నగౌడ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నిమ్మల నవీన్‌రెడ్డి అన్నారు. కేంద్ర ప్రభుత్వం కావాలనే కుట్ర పన్నుతుందని, ఈవిషయాన్ని ప్రజలు గమనిస్తున్నారన్నారు. విలేకరుల సమావేశంలో కట్టా వెంకట్ రెడ్డి, మామిడి సర్వయ్య, గుండా శ్రీనివాస్, చిరబోయిన శ్రీనివాస్, పడాల సత్తయ్య, దాసరి వెంకన్న ఉన్నారు.

అర్వపల్లిలో బీఆర్ఎస్ శ్రేణుల రాస్తారోకో

అర్వపల్లిలో రాస్తారోకో చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

అర్వపల్లి, మార్చి 15 : ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్ట్‌ను నిరసిస్తూ అర్వపల్లి మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో జనగామ-సూర్యాపేట జాతీయ రహదారిపై శ్రేణులు శుక్రవారం రాత్రి రాస్తారోకో నిర్వహించారు. ప్రధాని మోదీ డౌన్ డౌన్ అంటూ నినాదాలను మిన్నంటించారు. బీజేపీ నీచ రాజకీయలను ప్రజలు గమనిస్తున్నారని, తిరగబడక తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు గుండగాని సోమేశ్‌గౌడ్, నాయకులు బైర బోయిన రామలింగయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు కడారి నరేశ్, దుబ్బాక ఎల్లంరాజు, లొడంగి లింగరాజు, సుంకరి వెంకన్న, పులిచర్ల ప్రభు, మాగి పరమేశ్, పొట్టపాక సైదులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బట్టలు ఆరేస్తుండగా కరెంట్ షాక్‌కు గురై మహిళ మృతి

ప్రవళిక (ఫైల్ ఫొటో)

చిలుకూరు, మార్చి15 : ఇంట్లో ఇనుప దండెంకు దుస్తులు ఆరవేస్తున్న క్రమంలో ప్రమాదశాత్తు విద్యుదాఘాతానికి గురై మహిళ మృతి చెందింది. ఈ ఘటన మండలంలోని నారాయణపురంలో శుక్రవారం జరిగింది. బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన కొండా సతీశ్ భార్య గోవర్ధన ప్రవళిక (26) బట్టలు ఉతికి ఇంట్లోని ఇనుపదండెంపై ఆరవేస్తున్నది. ఈ క్రమంలో దండేనికి విద్యుత్ సరఫరా జరుగడంతో షాక్‌కు గురైంది. గమనించిన భర్త, కుటుంబ సభ్యులు వెంటనే కరెంట్ ఆఫ్ చేశారు. చికిత్స కోసం కోదాడ ఆస్పత్రికి తీసుకెళ్లగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. ప్రవళిక తండ్రి నందిగామ గోవింద్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రాంబాబుగౌడ్ తెలిపారు.

గ్రామాల్లో నీటి ఎద్దడి రాకుండా చూడాలి

● జడ్పీ చైర్‌పర్సన్ గుజ్జ దీపికాయుగేంధర్‌రావు

సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీ చైర్‌పర్సన్ గుజ్జ దీపికాయుగేంధర్‌రావు

తుంగతుర్తి, మార్చి 15 : వేసవి దృష్ట్యా గ్రామాల్లో నీటి ఎద్దడి రాకుండా అధికారులు చొరవ చూపాలని జడ్పీ చైర్‌పర్సన్ గుజ్జ దీపికాయుగేంధర్‌రావు అన్నారు. శుక్రవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకుని వృద్ధిలోకి రావాలన్నారు. నీటి సమస్య తలెత్తకుండా అవసరమైతే ముందస్తుగా ట్యాంకర్ల ద్వారా సరఫరా చేసేలా అధికారులు కృషి చేయాలన్నారు. పాత బోర్లకు మరమ్మతులు చేసి అవసరమైతే వీధుల్లోని ట్యాంక్‌ల ద్వారా నీటిని సరఫరా చేయాలని సూచించారు. అలాగే దోమల నివారణ కోసం మందును పిచికారి చేయాలన్నారు. పంట పొలాలు ఎండిపోకుండా ఎస్సారెస్పీ నీటిని కుంటలు, చెరువుల్లో నింపాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ గుండగాని కవితారాములుగౌడ్, వైస్ ఎంపీపీ శ్రీశైలంయాదవ్, ఎంపీడీఓ శేషు, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

మఠంపల్లి : మంచినీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకోవాలని పీఏసీఎస్ చైర్మన్ పిండిప్రోలు రామచంద్రయ్య అధికారులను కోరారు. మండలంలోని రఘునాథపాలెంలో నీటి ఎద్దడి నివారణ, ముందస్తు చర్యలపై సమావేశం నిర్వహించి మాట్లాడారు. పశువులకు ప్రత్యేకంగా నీటి తొట్లు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు.

కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తిరుమల శెట్టి అప్పయ్య, మాజీ ఎంపీటీసీ మేడి సామ్యేలు, కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు మాతంగి జోజి, మండల కార్యదర్శి దస్తగిరి, వర్కింగ్ ప్రెసిడెంట్ పెద్దారపు పున్నయ్య పాల్గొన్నారు.

మండల కేంద్రం నుంచి పోలుమల్ల వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసి శిలా ఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్

లింక్ రోడ్లతో ప్రయాణం సులభం

● ఎమ్మెల్యే మందుల సామేల్

● మద్దిరాల-పోలుమల్ల బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

మద్దిరాల, మార్చి 15 : అంతర్గత లింక్ రోడ్లతో ప్రయాణాలు సులభతరమై దూర భారం తగ్గుతుందని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. మండల కేంద్రం నుంచి పోలుమల్ల వరకు మట్టి రోడ్డును బీటీ రోడ్డుగా మార్చే పనులకు రూ.5.6 కోట్లతో శుక్రవారం శంకుస్థాపన చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలు బీటీ రోడ్లపై సౌకర్యవంతంగా ప్రయాణాలు చేయవచ్చన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మెరుగైన ప్రజా పాలన అందిస్తూ పేద ప్రజల ప్రక్షాన నిలబడుతుందని తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతీ హామీని నెరవేరుస్తామని చెప్పారు. రోడ్డు నిర్మాణ పనులు త్వరగా ప్రారంభించి నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎస్.నరేశ్, ఎంపీటీసీ మార్త అనితాకృష్ణమూర్తి, మండలాధ్యక్షుడు ముక్కాల అవిలమల్లు, గ్రామ శాఖ అధ్యక్షుడు నలమాస ఉపేందర్, జిల్లా నాయకులు పచ్చిపాల వెంకన్న, కసనబోయిన లింగయ్య, భూతం వీరయ్య, మల్లారపు కాశయ్య, వల్లపు రమేశ్ పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి

● మున్సిపల్ చైర్‌పర్సన్ అర్చనారవి

హుజూర్‌నగర్‌లో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ అర్చనారవి

హుజూర్‌నగర్, మార్చి 15 : హుజూర్‌నగర్ మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేయనున్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చనారవి అన్నారు. శుక్రవారం పట్టణంలోని పలు వార్డులో చేపట్టిన అభివృద్ధి పనులను ఆమె ప్రారంభించి మాట్లాడారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో మరింత అభివృద్ధి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

కారు ఢీకొని వ్యక్తి మృతి

తుంగతుర్తి, మార్చి 15 : కారు ఢీకొని వ్యక్తి మృతి చెందగా మరో మహిళ తీవ్రంగా గాయపడింది. ఈ ఘటన శుక్రవారం తుంగతుర్తి మండలంలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. పసునూరు గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉద్యోగి గుమ్మడవెల్లి జనార్దన్ (70) భార్య చంద్రకళతో కలిసి తుంగతుర్తిలో పనులు ముగించుకుని ఉదయం 11 గంటల సమయంలో పసునూరు వెళ్తున్నారు. తుంగతుర్తి శివారులోని బండ రామారం మూలమలుపు వద్ద హైదరాబాద్ నుంచి గానుగుబండ గ్రామానికి వెళ్తున్న కారు అదుపుతప్పి దంపతులు ప్రయాణిస్తున్న టీవీఎస్ వాహనాన్ని వేగంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో భార్యాభర్తలకు తీవ్రగాయాలు కావడంతో చికిత్స కోసం సూర్యాపేట ఏరియా ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో భర్త మృతిచెందాడు. భార్య పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. వారి బంధువు ఓరుగంటి సత్యనారాయణ ఫిర్యాదు మేరకు ఎస్ఐ ఏడుకొండలు కేసు నమోదు చేశారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

గరిడేపల్లి, మార్చి 15 : అక్రమంగా తరలిస్తున్న 30 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యంను పోలీసులు పట్టుకుని సంబంధిత వ్యక్తిపై కేసు నమోదు చేశారు. ఈ ఘటన మండల కేంద్రంలో శుక్రవారం తెల్లవారుజామున జరిగింది. గరిడేపల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గరిడేపల్లి నుంచి పీడీఎస్ బియ్యంను అక్రమంగా ఓ వాహనంలో తరలిస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు వాహనాలను తనిఖీ చేసినట్లు తెలిపారు. తనిఖీల్లో పీడీఎస్ బియ్యం పట్టుబడినట్లు తెలిపారు. డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని విచారించగా ఆంధ్రప్రదేశ్‌లోని పల్నాడు జిల్లా మాచర్ల మండలం కంబంపాడు గ్రామానికి చెందిన కొండ్రకొండ గోపి అనే వ్యక్తి మరికొంతమందితో కలిసి ఇక్కడ తక్కువ రేటుకు పీడీఎస్ బియ్యం ను కొనుగోలు చేసి అక్రమంగా తరలిస్తున్నట్లు వెల్లడించారు. బియ్యంను స్వాధీ నం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఈట సైదులు తెలిపారు. హుజూర్‌నగర్ సీఐ చరమందరాజు బియ్యంను పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు.

ప్రజల దాహార్తి తీర్చడం పుణ్యకార్యం : సీఐ రాము

కోదాడ టౌన్, మార్చి 15 : వేసవిలో ప్రజల దాహార్తి తీర్చడం పుణ్య కార్యమని కోదాడ పట్టణ సీఐ రాము అన్నారు. శుక్రవారం పట్టణంలోని రంగా థియేటర్ ముందు నాగుబండి రామ్మూర్తి జ్ఞాపకార్థం వారి కుమారుడు, స్వర్ణ భారతి ట్రస్ట్ గౌరవ అధ్యక్షుడు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షుడు గాదంశెట్టి శ్రీనివాస్‌రావు, కోశాధికారి ఇరుకుళ్ల చెన్నకేశవరావు, వైస్ ప్రెసిడెంట్ కిట్టు, జాయింట్ సెక్రటరీ యాద సుధాకర్ పాల్గొన్నారు.

27 నుంచి ఉండ్రుగొండ లక్ష్మీనరసింహుడి బ్రహ్మోత్సవాలు

చివ్వెంల, మార్చి 15 : ఈ నెల 27 నుంచి 29 వరకు ఉండ్రుగొండ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు జరుగనున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు చకిలం కృష్ణకుమార్ తెలిపారు. శుక్రవారం ఆలయ ప్రాంగణంలో బ్రహ్మోత్సవాల కరపత్రం ఆవిష్కరించి మాట్లాడారు. మూడు రోజుల పాటు కొనసాగే బ్రహ్మోత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బందకవి కృష్ణమోహన్, యలగబోయిన శ్రీరాములుయాదవ్, కైరోజు శంకరాచారి, కలకోటి నర్సయ్య, గుండా శ్రీనివాస్, బొబ్బిలి శ్రీనివాస్‌రెడ్డి, మల్లయ్య పాల్గొన్నారు.

పోలీస్ పెట్రోల్ బంక్‌లో చోరీ

కోదాడ రూరల్, మార్చి 15 : కోదాడ పట్టణంలోని బస్టాండ్ సమీపంలో పట్టణ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్‌లో రూ.12 లక్షలు చోరీకి గురైనట్లు పట్టణ ఎస్ఐ రంజిత్‌రెడ్డి తెలిపారు. బంక్‌లో మేనేజర్‌గా పనిచేసే హనుమారెడ్డి నగదు తీసుకుని పారిపోయినట్లు వెల్లడించారు. దాంతో హనుమారెడ్డిపై కేసు నమోదు చేసి గాలింపు చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు.

కారు ఢీకొని వ్యక్తి మృతి

మునగాల, మార్చి 15 : కారు ఢీకొని వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన మండలంలోని ముకుందాపురం గ్రామంలో ఎస్సీ కాలనీ యూటర్న్ వద్ద జాతీయ రహదారిపై శుక్రవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. చిలుకూరు మండలం బేతవోలు గ్రామానికి చెందిన దేవిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి (52) ముకుందాపురంలో ఫర్టిలైజర్ దుకాణం నందు పురుగుమందులు కొనుగోలు చేసి స్వగ్రామానికి బైక్‌పై వెళ్తుండగా హైదరాబాద్ నుంచి కోదాడ వైపు వెళ్తున్న కారు ఢీకొట్టింది. తీవ్ర గాయాలైన శ్రీనివాస్‌రెడ్డిని 108 వాహనంలో కోదాడ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో మృతి చెందాడు.

'సీఏఏను కేంద్రం వెనక్కి తీసుకోవాలి'

బొడ్రాయిబజార్, మార్చి 15 : వివాదస్పద పౌరసత్వ సవరణ చట్టం(సీఏఏ) ను కేంద్ర ప్రభుత్వం వెంటనే వెనక్కు తీసుకోవాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఏఏను వ్యతిరేకించాలని సీపీఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక ధర్మభిక్షం భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలు సామరస్యంగా జీవిస్తున్న ఈ దేశంలో ఇలాంటి చట్టం తీసుకురావడం సరి కాదన్నారు. ఈ చట్టం వివక్షతతో కూడిందన్నారు. మత విభజన చట్టాలను ఎట్టి పరిస్థితుల్లో స్వాగతించబోమని పేర్కొన్నారు. సమావేశంలో నాయకుల